# రిజర్వేషన్ల రద్దుకే సుప్రీం తీర్పు

**ఇది ఎమ్మార్పీఎస్‌కు అనుకూలం కాదు**

- మాలలంతా ఉద్యమించాల్సిన అవసరం ఉంది
- ఎమ్మెల్యేలు వివేక్ వెంకట్‌స్వామి, కేఆర్.నాగరాజు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేక్ వెంకట్‌స్వామి

సూర్యాపేట టౌన్, అక్టోబర్ 6 : ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రిజర్వేషన్ల రద్దు కోసమే తప్ప ఎమ్మార్పీఎస్‌కు అనుకూలం కాదని, దీన్ని ప్రజలంతా గమనించాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. స్థానిక రిధికా హోటల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మాల, మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ తీర్పు ఎమ్మార్పీఎస్‌కు వ్యతిరేకంగా ఎస్సీలను విభజించి పాలించాలనే ఆలోచనతోనే ఉందన్నారు. మాలలకు న్యాయం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. జాతికి ఆపద వచ్చిందని, ఆదుకునేందుకు మాలలంతా ఐక్యమై కలిసి రావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ మాట్లాడుతూ మాలల్లో నెలకొన్న అనైక్యతే సమస్యలకు కారణమని, జాతి ఏకమైతే ఏదైనా సాధించవచ్చన్నారు. అనుములపురి జానకిరాములు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ సర్వయ్య, టీమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిగంబర్ కాంబ్లీ, మాల, మాల ఉద్యోగ సంఘాల నాయకుడు తలమల్ల హసేన్, ఎర్రమళ్ల రాములు, జంగం కరుణాకర్, అనుములపురి కృష్ణ, వీర్జాల వేణు బలరాం, వెంకటేశ్వర్లు, బొల్లెద్దు దశరథ, రత్తయ్య, కట్ల మురళి, కట్ట సైదులు, అశోద రవి ఉన్నారు.

## కృష్ణమూర్తికి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నివాళి

సూర్యాపేట రూరల్, అక్టోబర్ 6 : మండల పరిధిలోని ఎండ్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఉయ్యాల కృష్ణమూర్తి మృతి చెందగా, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కుంట్ల సుదర్శన్‌రెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాస్, బుడిగె నవీన్‌గౌడ్, ఉయ్యాల రవిమూర్తి, జాన్యయ్య, సత్యమూర్తి, లింగయ్య, రామకృష్ణ, సందీప్ పాల్గొన్నారు.

**పుష్పలతకు నివాళి**

సూర్యాపేటటౌన్ : బీఆర్ఎస్ యువజన నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ పెద్ద అక్క జిల్లా కేంద్రానికి చెందిన సోమగాని పుష్పలత అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులున్నారు.

## అమరవీరుల త్యాగాలతో ఎరుపెక్కిన ఎర్రజెండా : సీపీఐ


మాట్లాడుతున్న పల్లా వెంకట్‌రెడ్డి

గరిడేపల్లి, అక్టోబర్ 6 : అమరవీరుల త్యాగాలతో ఎర్రజెండా ఎరుపెక్కిందని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని కల్మల్‌చెర్వు గ్రామంలో ఆదివారం జరిగిన దివంగత సీపీఐ నేత దాసరి రామకృష్ణ సంతాప సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో గన్నా చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, ధూళిపాళ ధనుంజయనాయుడు, గుండు వెంకటేశ్వర్లు, కడియాల అప్పయ్య, పందిరి నాగయ్య, ఎల్లబోయిన సింహాద్రి, కత్తి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

## పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలి : సీపీఎం


మాట్లాడుతున్న పారేపల్లి శేఖర్‌రావు

నేరేడుచర్ల, అక్టోబర్ 6 : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, అన్నదాతల ఖాతాలో రైతుభరోసా జమ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు అన్నారు. స్థానిక అరిబండి భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన పార్టీ మహాసభలో ఆయన హాజరై మాట్లాడారు. రైతులు, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని కోరారు. సమావేశంలో కుంకు తిరపతయ్య, కొదమగుండ్ల నగేశ్, ఎడ్ల సైదులు, ఆనగంటి మీయ్య, రుద్రమ్మ, గుర్రం ఏసు, పానుగోటి శ్రీనివాస్‌రావు, బుల్లి శ్రీను, వెంకటేశ్వర్లు ఉన్నారు.

## రామకృష్ణ మృతి బాధాకరం : బీఆర్ఎస్


నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గరిడేపల్లి, అక్టోబర్ 6 : కామ్రేడ్ దాసరి రామకృష్ణ మృతి బాధాకరమని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్ అన్నారు. మండలంలోని కల్మెల్‌చెర్వు గ్రామంలో ఆదివారం రామకృష్ణ, శీలం వెంకట్ నర్సిరెడ్డి చిత్రపటాలకు ఆయన నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ కుక్కునూరి అంజయ్య, పోతురాజు చంద్రయ్య, షేక్ దస్తగిరి, కంబాలపల్లి వెంకటనారాయణ, వట్టె ఎల్లయ్య యాదవ్, బచ్చలకూరి శ్రీను, సీతారాంరెడ్డి, శంకర్‌నాయక్, లక్ష్మయ్య, షేక్ నన్నెసాబ్ ఉన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

నూతనకల్, అక్టోబర్ 6: మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయంలో నేడు జరిగే ప్రజావాణి కార్యాక్రమానికి అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని తాసీల్దార్ శ్రీనివాస్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభవుతందని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

**PLOT FOR SALE**
★ గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |



సూర్యాపేటలో అన్నదానం ప్రారంభిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి


సూర్యాపేట రూరల్ : కాసరబాదలో దుర్గామాత వద్ద పూజలు చేస్తున్న మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి, సర్వోత్తమ్‌రెడ్డి

# లలితాత్రిపుర సుందరీదేవిగా అమ్మవారు

- సూర్యాపేటలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి పూజలు


మేళ్లచెర్వులో లలితాత్రిపుర సుందరీదేవిగా దుర్గామాత


మఠంపల్లిలో..

మఠంపల్లి, అక్టోబర్ 6 : దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా 4వ రోజు మండల కేంద్రంలోని కనకదుర్గ ఆలయంలో అమ్మవారు లలితాత్రిపుర సుందరీదేవి అలంకారంలో ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ఉదయం సుప్రభాత సేవ, లలితా సహస్రనామ పారాయణం, గణపతి పూజ, పుణ్యాహవాచనం, నవగ్రహ ఆరాధనలు, కలశస్థాపన, అఖండ జ్యోతి, పంచామృతాభిషేకం, కుంకుమపూజ, నీరాజన మంత్ర పుష్పాలు, తీర్థప్రసాదం తదితర పూజలు శాస్త్రోక్తంగా జరిపారు.

మేళ్లచెర్వు/అర్వపల్లి : మండల కేంద్రంలోని ఇష్టకామేశ్వరి, వనదుర్గాలయాలతో పాటు మండల వ్యాప్తంగా దేవీ నవరాత్రోత్సవాల్లో అగ్నిమదనం, అగ్ని ప్రతిష్ఠాపన, ప్రధాన దేవతా హోమాలు, లక్ష్మీ గణపతి హోమ పూజలను అర్చకులు కొంకపాక రాధాకృష్ణమూర్తి, యాతవాకిళ్ల భానుకిరణ్ శర్మ, విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అర్వపల్లి మండలంలో కూడా ప్రత్యేక పూజలు చేశారు.

### దుర్గామాతకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి పూజలు

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని శాంతినగర్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానాన్ని ప్రారంభించారు.

### మాజీ ఎమ్మెల్యే కిశోర్ పూజలు

తిరుమలగిరి : మండల కేంద్రంలోని పాత గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత మండపం వద్ద మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు రఘునందన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్, మాజీ ఎంపీపీ సతీశ్‌కుమార్, నాగారం మండలాధ్యక్షుడు ఉప్పలయ్య, నరోత్తంరెడ్డి, రామ్మూర్తి, బత్తుల శ్రీధర్, దయా యాదవ్, నరేశ్, కందుకూరి బాబు, బర్ల వెంకన్న, దూపటి రవీందర్, యకూబ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : మండల కేంద్రంలోని నారాయణపురం గ్రామంలో గల కనుకదుర్గమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వెంకటయ్య, సర్పంచ్‌లు శంకర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### దుర్గామాతకు మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి పూజలు

సూర్యాపేట రూరల్ : మండల పరిధిలోని కాసరబాద గ్రామంలో దుర్గామాత విగ్రహం వద్ద మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పబ్లిక్‌క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, కోతి గోపాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి : సచిన్


హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

చింతలపాలెం, అక్టోబర్ 6 : హెల్త్ క్యాంపులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ సచిన్ అన్నారు. మండల కేంద్రంలోని ముత్యాలమ్మ సెంటర్ వద్ద ఆదివారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. అనంతరం వీధుల్లో పంచాయతీ సిబ్బందితో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ వినోద్, సూపర్‌వైజర్ కుమారి, వైద్య సిబ్బంది ఉన్నారు.

## చెర్వుతండాలో ఇద్దరు యువకుల మృతితో విషాద ఛాయలు

పాలకవీడు, అక్టోబర్ 6 : మండలంలోని చెర్వుతండా గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు శనివారం రాత్రి దామరచర్ల మండలం బొత్తలపాలెంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. తండాకు చెందిన బాణావత్ సాయి, బాణావత్ నితిన్ నల్లగొండలోని ఓ కళాశాలలలో ఇంటర్ చదువుతున్నారు. దసరా సెలవులు ఇవ్వడంతో గ్రామానికి వస్తుండగా మార్గ మధ్యంలో దామరచర్లలో థర్మల్ పవర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న అదే తండాకు చెందిన బాణావత్ సిపాయి దగ్గరికి వెళ్లారు. అందరు కలిసి సిపాయికి చెందిన బొలెరో వాహనంలో ఇంటికి వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సాయి అక్కడికక్కడే మృతి చెందగా, నితిన్ చికిత్స పొందుతూ చనిపోయాడు. సిపాయికి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స పొందుతున్నాడు.

## రైతులందరికీ పరిహారం అందించాలి : సీపీఎం


మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌రావు

నడిగూడెం, అక్టోబర్ 6 : ఇటీవల వర్షాలకు తీవ్రంగా నష్ట పోయిన రైతులందరికీ పరిహారం అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండల పరిధిలోని రామాపురం గ్రామంలో ఆదివారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి


రామనర్సమ్మ (ఫైల్)

నూతనకల్, అక్టోబర్ 6 : మండల పరిధిలోని పెదనెమిల గ్రామంలో ఆదివారం ఓ మహిళ అనుమానస్పద స్థితిలో మృతి చెందినది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గడ్డం రామనర్సమ్మ (40) వ్యవసాయ కూలి. అదే గ్రామానికి చెందిన కనకం నాగరాజుకు చెందిన పొలంలో రోజు మాదిరిగానే కూలికి వెళ్లింది. మధ్యాహ్నం భారీ వర్షం కురువడంతో పనులకు ఆటంకం కలగ్గా.. తోటి కూలీలందరు ఇంటికి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో రామనర్సమ్మ ఒక చెట్టు కింద అపస్మారక స్థితిలో పడిపోయి ఉంది. గమనించిన అదే గ్రామానికి చెందిన గణేశ్ ఆమెను తన ఆటోలో ఇంటికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందడంతో ఇంటి వద్ద మంచంలో పడుకోబెట్టి వెళ్లిపోయాడు. అయితే రామనర్సమ్మ మృతిపై అనేక అనుమానాలు నెలకొన్నాయని గ్రామస్తులు అంటున్నారు. పిడుగు పడి మృతి చెందిందా, పురుగుల మందు తాగిందా, ఎవరైనా హత్య చేశారా అనేది తెలియాల్సి ఉంది. మృతురాలి భర్త వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌చార్జి ఎస్‌ఐ వీరన్న తెలిపారు. పోస్టుమార్టం నివేదిక అనంతరం మిస్టరీ వీడనుంది. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

## పిడుగుపాటుకు యువకుడు..

సూర్యాపేట రూరల్, అక్టోబర్ 6: మండల పరధిలోని సోలిపేట గ్రామంలో ఆదివారం పిడుగుపాటుకు యువకుడు మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తీగల పరమేశ్(30) గొర్రెలు కాస్తుండగా మధ్యాహ్న సమయంలో పిడుగుపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, 18నెలల కుమార్తె ఉంది.

## కొండా సురేఖను మంత్రి వర్గం నుంచి తొలగించాలి : బీఆర్ఎస్

నేరేడుచర్ల, అక్టోబర్ 6 : మహిళా మంత్రిగా ఉండి సాటి మహిళపై అసత్య ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించాలని బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి పసుపులేటి నర్సింహారావు ఆదివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయలేక నిత్యం ఏదో ఒక వార్తల్లో నిలుస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేదంటే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## బెల్టు షాపులను నియంత్రించాలి : పాపయ్య

అర్వపల్లి, అక్టోబర్ 6 : గ్రామాల్లో విచ్చలవిడిగా పెరిగిపోతున్న బెల్ట్ షాపులను ఎక్సైజ్ అధికారులు నియంత్రించాలని పూలె అంబేద్కర్ ఆశయ పోరాట కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీర పాపయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏ గ్రామానికి వెళ్లినా 24 గంటలు మద్యం అందుబాటులో ఉంటుందని, 15 ఏండ్ల యువకుల నుంచి వృద్ధుల వరకు మద్యానికి బానిసై కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులను స్పందించి బెల్ట్ షాపులను నియంత్రించాలని కోరారు.

## ఫర్టిలైజర్స్ దుకాణాదారుల నూతన కమిటీ

అర్వపల్లి, అక్టోబర్ 6 : మండల కేంద్రంలో ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణాదారుల సంఘం నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడు నల్ల రామచంద్రయ్య ఆధ్వర్యంలో అధ్యక్షుడిగా బోయపల్లి వీరసోములు, ప్రధాన కార్యదర్శిగా పాలబిందెల జాని, కోశాధికారిగా ఖమ్మంపాటి నరేశ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డీలర్లు, సుధాకర్, శ్రీను, లింగరాజు, దిలీప్‌రెడ్డి, జనార్దన్, లింగయ్య, కృష్ణ, నరసింహస్వామి, హుస్సేన్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మృతి

పాలకవీడు, అక్టోబర్ 6 : మండలంలోని జాన్‌పహాడ్ గ్రామానికి చెందిన నేరేడుచర్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ బాల సైదా(64) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.


గరిడేపల్లి : గురువులతో పూర్వ విద్యార్థులు


మద్దిరాల : గోరెంట్లలో పూర్వ విద్యార్థులు

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గరిడేపల్లి, అక్టోబర్ 6 : మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో 1988-89 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.రామ్మూర్తి, పి. చంద్రారెడ్డి, ఎన్.వెంకట్‌రెడ్డి, ఎస్.శ్రీనివాస్, ఆర్.వెంకటలక్ష్మి, అమృతారెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండలంలోని గోరెంట్ల జడ్పీహెచ్‌ఎస్‌లో 1997-2001 వరకు చదువుకున్న విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో సమ్మేళనమయ్యారు. జలగం మహేశ్, కంచం నాగయ్య, రాజబోయిన రాకేశ్, వగలగాని మల్లేశ్, నలమాస సతీశ్, శోభ, సుధారాణి, స్వరూప, పవిత్ర, మంజుల ఉన్నారు.

## కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ : మాజీ ఎమ్మెల్యే కిశోర్


బీమా చెక్కు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

నూతనకల్, అక్టోబర్ 6 : బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త మరికంటి వీరస్వామి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. వీరస్వామికి పార్టీ సభ్యత్వం ఉండడంతో రూ.2లక్షల బీమా చెక్కు మంజూరైంది. అతడి సతీమణి సంతోషకు తిరుమలగిరిలోని నివాసంలో ఆదివారం చెక్కు అందించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య, మాజీ జడ్పీటీసీ గుగులోతు నర్సింగ్‌నాయక్, మాజీ సర్పంచ్ చూడి లింగారెడ్డి, బత్తుల సాయిల్, గాడ్డుల లింగరాజు, గాజుల తిరుమలరావు, జటంగి సతీశ్ తదితరులున్నారు.

## సూర్యాపేటలో అట్ల బతుకమ్మ

- హాజరైన టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి


సూర్యాపేట వాసవీ ఆలయంలో బహుమతి ప్రదానం చేస్తున్న టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి


కాలిఫోర్నియాలో బతుకమ్మ ఆడుతున్న నేరేడుచర్ల మహిళలు

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 6 : జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంతో పాటు వేదాంత భజన మందిరంలో ఐదో రోజు అట్ల బతుకమ్మ వేడుకలను మహిళలు నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి పాల్గొని మహిళలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో వేదాంత భజన మందిర అధ్యక్షుడు రాచర్ల వెంకటేశ్వర్‌రావు, అర్చకులు ధరూరి సింగారాచార్యులు, రాఘవాచార్యులు, హేమలత, ప్రేమలత, మౌనిక, బిందు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**కాలిఫోర్నియాలో బతుకమ్మ**

నేరేడుచర్ల : అమెరికా దేశంలోని కాలిఫోర్నియాలోని సాన్‌రామన్‌లో నేరేడుచర్లకు చెందిన మహిళలు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దొంతిరెడ్డి కవిత, అలుగుబెల్లి నిహారిక, కొణతం విజయలక్ష్మి, కన్మంతరెడ్డి సౌజన్య, మాధవి, సాహితి, సింధు, శైలజ, మనోజ్ఞ, దీప్తి, అధిర తదితరులున్నారు.

**కెనడాలో..**

సూర్యాపేటటౌన్ : కెనడా దేశంలోని బ్రిటిష్ కొలంబియా రాష్ట్రంలోని లాంకోవర్ సిటీలో జిల్లా కేంద్రానికి చెందిన యువతులు బతుకమ్మ ఆడారు.



వివిధ దుకాణాల్లో అమ్మకాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

## మోడల్ స్కూల్ విద్యార్థుల ఇంటర్న్‌షిప్

నడిగూడెం, అక్టోబర్ 6 : మండల పరిధిలోని కరివిరాల మోడల్ స్కూల్‌లో ఇంటర్ చదువుతున్న విద్యార్థులు ఆదివారం వృత్తి విద్యలో భాగంగా రిటైల్, ట్రేడ్‌కు సంబంధించిన ఇంటర్న్‌షిప్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సాయి ఈశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు దసరా సెలవుల్లో పది రోజుల పాటు వివిధ దుకాణాలు, స్టోర్స్‌లో ఇంటర్న్‌షిప్ చేస్తారని వివరించారు. దీని వల్ల విద్యార్థులకు ప్రయోగపూర్వక పరిజ్ఞానం వస్తుందన్నారు. విద్యార్థులు నిజ జీవితంలో సొంతంగా నిలబడేందుకు ఉపయోగపడతుందని, విద్యార్థులు ఈ ఇంటర్న్‌షిప్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఇంటర్న్‌షిప్‌నకు ఉపాధ్యాయులు మధు, విజయరాణి పర్యవేక్షణ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## బహుజన కళలను కాపాడాలి : జూలూరు

మునగాల, అక్టోబర్ 6 : బహుజన కళలు, సంస్కృతిని కాపాడుకోలేకపోతే బహుజన కులాల అస్తిత్వమే కనుమరుగైపోతుందని రాష్ట్ర సాహిత్య అకాడమి మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. మండల పరిధిలోని రేపాల గ్రామ వెలుగు నాట్యమండలి వ్యవస్థాపక సభ్యుడు, కళాకారుడు, రచయిత మాచర్ల రామయ్య సంస్మరణ సభలో ఆదివారం ఆయన హాజరై పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నాటక రంగంలో రామయ్య సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో వెలుగు నాట్యమండలి అధ్యక్షుడు మొగిలిచర్ల సత్యనారాయణ, కార్యదర్శి సారిక, పెద్దరామయ్య, బెజవాడ సీతరాములు, కృష్ణయ్య, రేపాకుల కోటయ్య పాల్గొన్నారు.

## స్నేహితురాలికి ఆర్థికసాయం

సూర్యాపేటటౌన్, అక్టోబర్ 6 : జిల్లా కేంద్రంలోని 17వ వార్డు అంబేద్కర్ నగర్‌కు చెందిన దేవరం లీలమ్మ అనారోగ్యానికి గురి కాగా ఆపరేషన్ కోసం రూ.1.50లక్షలు ఖర్చయ్యింది. నిరుపేద కుటుంబానికి చెందిన లీలమ్మ పరిస్థితిని తెలుసుకున్న ఆమె పదో తరగతి స్నేహితులు రూ.10వేల ఆర్థికసాయం అందించారు. లీలమ్మకు ఆర్థికసాయం చేసేందుకు 96760 12108కు సంప్రదించాలని కోరారు.ర కార్యక్రమంలో నీలంరెడ్డి సురేశ్, ఉపేంద్రచారి, వెంకటయ్య, శరత్, ఎల్లయ్య, రాజిరెడ్డి, సువర్ణ, భవాని, నిర్మల, అలివేలు, ఉదయశ్రీ ఉన్నారు.

## వీధి కుక్కల స్వైర విహారం


మండల కేంద్రంలో సంచరిస్తున్న వీధి కుక్కలు

నడిగూడెం, అక్టోబర్ 6 : మండల కేంద్రంలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. వీధుల్లో తిరుగుతూ వచ్చిపోయేవారిపై ఎగబడుతున్నాయి. చిన్నారులు, వృద్ధులు ఒంటరిగా బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారని, వీధి కుక్కల దాడిలో చాలా మంది గాయపడ్డారని స్థానికులు అంటున్నారు. సైకిళ్లు, బైక్‌పై వెళ్లే వారిని కుక్కలు వెంబడించడంతో అదుపు తప్పి కిందపడి గాయాల పాలైన సంఘటనలూ ఉన్నాయని పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి కాపాడాలని కోరుతున్నారు.

## కోతుల దండు!


అబ్బిరెడ్డిగూడెంలో గుంపులుగా సంచరిస్తున్న కోతులు

గరిడేపల్లి, అక్టోబర్ 6 : మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో కోతులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఇండ్లలోకి వచ్చి జనాలపై దాడులు చేయడమే కాకుండా పంట పొలాలను ధ్వంసం చేస్తున్నాయని స్థానికులు అంటున్నారు. అధికారులు చొరవ తీసుకొని కోతులను వేరే ప్రాంతానికి తరలించాలని కోరుతున్నారు.